
అనంతగిరిలో బారులు తీరిన ఓటర్లు



మోతుగూడెంలో బారులు తీరిన ఓటర్లు


తోటపల్లిలో తొలిసారి ఓటు వేసిన ఆనందంలో యువతులు


సిరిగిందలపాడులో క్యూలో మహిళలు


బందవీధిలో పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షిస్తున్న పాడేరు అసెంబ్లీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు


కొయ్యూరు మండలం శరభన్నపాలెంలో బారులు తీరిన ఓటర్లు

పోటెత్తిన ఓటు

- మన్యంలో ప్రశాంతంగా పోలింగ్
- పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాల మోహరింపు
- ఓటింగ్‌కు తరలివచ్చిన గిరిజనం


చీడిపాలెంలో వృద్ధురాలిని ఓటు వేసేందుకు తీసుకువస్తున్న సహాయకులు


పోలింగ్ కేంద్రాలలో బందోబస్తు పరిశీలిస్తున్న ఏఎస్పీ ప్రతాప్ శివకిశోర్


జి.మాడుగుల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి భావన వశిష్ట


దుప్పలవాడ గ్రామంలో బారులు తీరిన ఓటర్లు, చిత్రంలో పోలీసు బలగాల పహారా


వద్దిగూడెం పోలింగ్ బూత్ వద్ద తొలిసారి ఓటు వేసి వస్తున్న యువతులు


గుడివాడలో కవల పిల్లలను ఎత్తుకొని ఓటు వేసేందుకు వస్తున్న దంపతులు


ఏబులంలో బారులు తీరిన ఓటర్లు


వై.రామవరంలో బారులు తీరిన ఓటర్లు

సాక్షి,పాడేరు: జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి.పాడేరు,రంపచోడవరం,అరకులోయ నియోజకవర్గాల పరిధిలోని 1021 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 5.30 గంటల నుంచే మాక్‌పోలింగ్‌ను ఎన్నికల సిబ్బంది చేపట్టారు,పాడేరుతో పాటు కొన్నిచోట్ల ఈవీఎంలు మొరాయించడంతో నిర్ణిత సమయానికి పోలింగ్ ప్రారంభం కాలేదు.పెదబయలు మండలం గుల్లెలు పోలింగ్ కేంద్రంలో గంట ఆలస్యమైంది.పాడేరు పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలలోను 20నిమిషాల వరకు జాప్యం నెలకొంది.జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు కె.వివేకానందన్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.విజయసునీత,పాడేరు, అరకులోయ,రంపచోడవరం ఆర్‌వోలు భావన విశిష్ట,వి.అభిషేక్,ప్రశాంత్‌కుమార్,పాడేరు సబ్‌కలెక్టర్ ధాత్రిరెడ్డిలు అప్రమత్తమయ్యారు.అన్ని పోలింగ్ కేంద్రాల రూట్ అధికారులు,ఇతర యంత్రాంగంతో మాట్లాడి పోలింగ్ ప్రక్రియ ప్రారంభానికి చర్యలు తీసుకున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా గంటల తరబడి నిరీక్షించి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో సోమవారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో జిల్లా యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ప్రధానంగా పోలీసు యంత్రాంగం ఒకింత సంతోషం వ్యక్తం చేసింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గతంలో కంటే ఈ సారి దాదాపు జిల్లా వ్యాప్తంగా అధిక శాతం పోలింగ్ జరగడంతో

పోలింగ్ సరళి

జిల్లాలోని పాడేరు, అరకు, రంపచోడవరం నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ శాతం ఉదయం 9గంటలకు అరకులోయలో 7శాతం, పాడేరులో 5.6శాతం, రంపచోడవరంలో 7.6శాతం నమోదైంది. ఆ తరువాత మెల్లమెల్లగా ఓటింగ్ శాతం పెరిగింది. మధ్యాహ్నం 2గంటల నుంచే వర్షం కురవడంతో పాడేరుతో పాటు పలు పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్‌కు ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం 4గంటల వరకే పోలింగ్ కావడంతో ఆ సమయానికి పోలింగ్ కేంద్రంలో ఉన్న ఓటర్లందరికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు .చాలా చోట్ల రాత్రి వరకు ఓటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించారు.

జి.మాడుగుల: మండలంలోని 17 పంచాయతీల్లో 61 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కె కోడాపల్లి, బందవీధి, జి.మాడుగుల, తదితర పోలింగ్ కేంద్రాలను వైఎస్సార్ పాడేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు, పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. జి.మాడుగులలో వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

చింతపల్లి రూరల్: మండలంలోని 17 పంచాయతీల్లో 78 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. బలపం, చింతపల్లి తదితర ప్రాంతాల్లో ఓటరు స్లిప్పులు అందక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. చింతపల్లి పోలింగ్ బూత్‌లను వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి గుమ్మ తనూజరాణి ,వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సందర్శించి పోలింగ్‌ను పరిశీలించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన బలపంలో ఎన్నడూ లేని విధంగా 60 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు తెలిపారు. గతంలో 28 నమోదైంది. మండల వ్యాప్తంగా 64.7 శాతం పోలింగ్ నమోదు కాగా, మొత్తం 40,902 మంది ఓటు వినియోగించుకున్నట్టు అధికారులు తెలిపారు.

కొయ్యూరు: మండలంలోని 33 పంచాయతీల్లోని 56 పోలింగ్ కేంద్రాల పరిధిలో కొన్ని కేంద్రాల్లో మినహా అన్నిచోట్ల పోలింగ్ సజావుగా సాగింది. ఎంపీ మాధవి శరభన్నపాలెంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం పోలింగ్ ముగుస్తున్న సమయంలో ఈదురు గాలులతో వర్షం కురవడంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. సిబ్బంది కొంత ఇబ్బంది పడ్డారు. మండల వ్యాప్తంగా మొత్తం పోలింగ్ శాతం 67 శాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు.

గూడెం కొత్తవీధి: మండలంలోని 16 పంచాయతీల్లో 56 కేంద్రాలు ఉండగా ఏబులం, రింతాడ మినహా అన్నిచోట్ల పోలింగ్ సజావుగా సాగింది.

➡ మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన కుంకుపూడిలో తొలిసారిగా పోలింగ్ కేంద్రం ఏర్పాటుచేశారు. ఓటుహక్కు వినియోగించుకునేందుకు అధిక సంఖ్యలో ఓటర్లు వచ్చారు. సాయంత్రం వర్షం కురవడంతో మండలంలోని ఓబులంలో విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగింది. ఓటు వేసేందుకు ఓటర్లు కొంతసమయం ఇబ్బందులు పడ్డారు.

సీలేరు: అల్లూరి జిల్లా ఏజెన్సీ ఆంధ్రా–ఒడిశా సరిహద్దు సీలేరు ,దుప్పులవాడ, దారకొండ, గుమ్మిరేవుల పంచాయతీ పోలింగ్ కేంద్రాల్లో సోమవారం జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

అనంతగిరి/అరకులోయ టౌన్: అనంతగిరి మండలంలోని 24 పంచాయతీల్లో 46 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. అరకులోయ నియోజకవర్గంలోని శివారు ప్రాంతాల వారు ఓటు వేసేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అనంతగిరి మండలంలో 68.54 పోలింగ్ నమోదైనట్టు ఎంపీడీవో నగేష్ తెలిపారు. ఇందులో 36,707 ఓట్లకు గాను 25,161 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతగిరి మండలం గుమ్మ పంచాయతీ కడరేవ్, కర్రిగుడ గ్రామస్తులు 15 కిలోమీటర్లు నడుచుంటూ చెరుకుబిడ్డ గ్రామంలోని పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేశారు. హుకుంపేట మండలంలోని అడ్డుమండ పంచాయతీ కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ అరకు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గుమ్మ తనూజరాణి, కుటుంబ సమేతంగా తన ఓటును సద్వినియోగం చేసుకున్నారు. అనంతగిరి మండలంలోని 68.54 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు

అరకులోయ టౌన్ : మండలంలోని 14 పంచాయతీల్లో 56 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. డుంబ్రిగుడ మండలంలోని 18 పంచాయతీల్లో 48 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరిగింది. గొంది గూడా గ్రామస్తులు ఓటు వేసేందుకు గడ్డ దాటి వెళ్లారు. సాగర బూత్ లో స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సోమేశ్వరి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

హుకుంపేట: మండలంలోని 33 పంచాయతీల్లో 55 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

ముంచంగిపుట్టు: మండలంలోని 23 పంచాయతీల్లో 50 పోలింగ్ కేంద్రాలు ఉండగా ముంచంగిపుట్టు, పనసపుట్టు తదితర పోలింగ్ కేంద్రాల్లో సుమారు 20 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమైంది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన భూసిపుట్టు, రంగబయలు, బుంగాపుట్టు పంచాయతీల పరిధిలో భారీ గ్రేహౌండ్స్ పోలీసు బలగాల మధ్య ఓటింగ్ జరిగింది. ముంచంగిపుట్టు పోలింగ్ కేంద్రంలో విశాఖ ఉమ్మడీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర,భర్త మూర్తితో కలిసి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు మండలంలోని 70 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు చెప్పారు.

పెదబయలు: మండలంలోని 23 పంచాయతీల్లో 49 కేంద్రాల్లో పోలింగ్ సజావుగా సాగింది. సీకరి పోలింగ్ కేంద్రంలో ఈవీఎం సాంకేతిక సమస్య కారణంగా సాయంత్రం 6 గంటల వరకు జరిగింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో చీకుపనస, గిన్నెలకోట, బూసిపుట్టు కేంద్రాల్లో పటిష్ట బందోబస్తు మధ్య పోలింగ్ ప్రశాతంగా జరిగింది. మండలంలోని జామిగుడకు చెందిన సుమారు 1800 మంది ఓటర్లు ముంచంగిపుట్టు మండలం భూసిపుట్టులో ఓటుహక్కు వినియోగించుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యాన్ ప్రభంజనం సృష్టించబోతుందని గిరిజన ప్రాంతంలో అసెంబ్లీ స్థానాలు, అరకు ఎంపీ స్థానం భారీ మేజారిటితో గెలుస్తామన్నారు. యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, రాష్ట్ర ఆగ్రో డైరెక్టర్ సన్యాసి.మండల పార్టీ అధ్యక్షులు ఆనందరావు సర్పంచ్ కృష్ణారావు. తదితరులున్నారు.

రంపచోడవరం: మండలంలోని 399 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా ఓటింగ్ జరిగింది. గోపవరంలో ఈవీఎంలు మొరాయించడంతో 7.30 తరువాత పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ ముగిసిన కేంద్రాల నుంచి ఈవీఎంలు ఒక్కొక్కటిగా రంపచోడవరం డిగ్రీ కళాశాల సమీపంలోని గురుకుల బాలికల కళాశాల వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ తరలిస్తున్నారు. రంపచోడవరంలోని పోలింగ్ కేంద్రంలో రంపచోడవరం ఆర్ఓ ఎస్ ప్రశాంత్‌కుమార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. రంపచోడవరంలో 66.97 శాతం పోలింగ్ జరిగినట్టు అధికారులు తెలిపారు.

అడ్డతీగల: మండలంలో 42 పోలింగ్ కేంద్రాలు ఉండగా అడ్డతీగల మినహా అన్ని పోలింగ్ సజావుగా సాగింది. ధాన్యంపాలెంలో సాయంత్రం మూడు గంటలకు ఈవీఎంలు మొరాయించడంతో ఇంకా జరుగుతున్న పోలింగ్ 8.50 గంటల సమయానికి నలుగురు వ్యక్తులు క్యూ లైన్ లో ఉండడంతో పోలింగ్ జరుగుతుంది. టెక్నీషియన్లు రప్పించి ఈవీఎంలను పనిచేయించడంతో మళ్లీ పోలింగ్ మొదలైనట్టు అధికారులు చెప్పారు.

చింతూరు: మండలంలో సోమవారం జరిగిన పోలింగ్ ప్రశాతంగా ముగిసింది. గత ఎన్నికల్లో 82.17 శాతం పోలింగ్ నమోదు కాగా ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో 76.08 శాతం ఓటింగ్ నమోదైనట్టు అధికారులు తెలిపారు. మండలంలోని ఏజీకొడేరులో రాత్రి 8.30 వరకు పోలింగ్ కొనసాగగా మావోయిస్టు ప్రాభల్య ప్రాంతంలోని అల్లిగూడెంలో సాయంత్రం 6.30 వరకు పోలింగ్ కొనసాగింది.

గంగవరం: మండలంలో 37 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఫజిల్లాబాద్, ఇందుకూరిపేట తదితర ప్రాంతాల్లో ఈవీఎంల మొరాయించడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. ఈవీఎంలు మొరాయించడం వల్ల కాస్త జాప్యం అయినప్పటికీ సకాలంలో ప్రక్రియ పూర్తయింది. 79.08 శాతం పోలింగ్ నమోదైంది.

రాజవొమ్మంగి: మండలంలో 52 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. లబ్బర్తిలో సాయంత్రం 4గంటలు దాటినా ఓటర్లు లైన్‌లో ఉండడంతో రాత్రి 7 గంటల తరువాత కూడా వారిని ఓటు వేసేందుకు అనుమతించారు. రాజవొమ్మంగి, జడ్డంగి పోలింగ్ బూత్‌లలో ఓటింగ్ సరళిని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి స్వయంగా పరిశీలించారు.

ఎటపాక: మండలంలోని 21 పంచాయతీల్లో 42 కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. టీపీవీడు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించడం వల్ల 7 గంటల నుంచి 9 గంటల వరకు పోలింగ్ నిలిచిపోయింది. తరువాతం యధావిధగా పోలింగ్ సాగింది.

కూనవరం: మండలంలోని 16 పంచాయతీల్లో 25 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగింది. కూనవరం, టేకులబోరు, జగ్గవరం తదితర పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంల ఏర్పాటులో జాప్యంతో అరగంట ఆలస్యంగా ప్రారంభమైంది. శబరి కొత్తగూడెంలో అరగంట పాటు ఈవీఎం మొరాయించడంతో అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేయడంతో పోలింగు యదావిధిగా జరిగింది. రేగులపాడులో పైదా పార్వతి అనే మహిళ (42) ఓటు వేసి ఇంటికి వెళ్లాక తీవ్రంగా చాతీ నెప్పి రావడంతో బంధువులు చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించగా ఆమెను పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్టు తెలిపారని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుల్లయ్య తెలిపారు. మండలంలోని మొత్తంగా 16595 మంది ఓట్లు వేశారు. ఇందులో పురుషులు–7904, స్త్రీలు–8690, ఇతరులు–1 ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని 88.90 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు ప్రకటించారు.

వీఆర్ పురం: మండలంలోని 11 పంచాయతీల్లో 29 పోలింగ్ కేంద్రాల పరిధిలో రాజుపేట మినహా అన్ని చోట్ల పోలింగ్ సజావుగా సాగింది.

➡ మండలంలోని మొత్తంగా 16241 మంది ఓట్లు వేశారు. ఇందులో పురుషులు–7946, స్త్రీలు–8294, ఇతరులు–1 ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని 81.40 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు ప్రకటించారు. గతంలో కంటే 8 శాతం అధికంగా జరిగినట్టు అధికారులు చెప్పారు.

మారేడుమిల్లి: మండలంలోని 12 పంచాయతీల్లోని 27 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలోని అన్ని ప్రాంతాల్లో పోలింగ్ 7.30 గంటలకు ముగిసినట్టు అధికారులు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. మహిళలు ఎక్కువ శాతం ఓట్లు వేశారు. మండలంలోని 85 శాతం ఓటింగ్ జరిగినట్టు అధికారులు తెలిపారు. 2019 లో 76 శాతం జరిగినట్టు పేర్కొన్నారు.

వై.రామవరం: మండలంలోని 17 పంచాయతీల్లోని 31 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాతంగా జరిగింది. మండలంలోని ఓటింగ్ సాయంత్రం 4గంటలకు పూర్తయినట్టు అధికారులు తెలిపారు. గుత్తేడు, పాతకోటలో హెలికాప్టర్ ద్వారా ఈవీఎంలను రంపచోడవరానికి తరలించారు. మండలంలోని 22,192 మంది ఓటర్లు ఉండగా 66శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు తెలిపారు.

దేవీపట్నం: మండలంలోని 14 పంచాయతీల్లోని 29 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఫజుల్లాబాద్‌లో ఈవీఎంల ఏర్పాటు వల్ల ఓటింగ్‌కు కొంత సమయం ఆలస్యమైంది. మండల వ్యాప్తంగా పోలింగ్ 5.30గంటలకు ముగిసింది. మహిళలు ఎక్కువగా ఓట్లు వేశారు. పోలింగ్ 71 శాతంపైగా జరిగినట్టు అధికారులు తెలిపారు.

మోతుగూడెం: నాలుగు పంచాయతీల్లోని 8 పోలింగ్ కేంద్రాల్లో మోతుగూడెం పరిధిలో, మోతుగూడెం , తులసిపాక, ,గూడూరు,కొత్తపల్లి, తులుకొండా, పోలింగ్ బూతులో ప్రశాంతంగా ఓటింగ్ జరిగింది. ఉదయం అన్ని సెంటర్లో ఒక గంట ఈవీఎంలు మొరాయించాయి. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో నాలుగు గంటలకే పోలింగ్ ముగించారు. నాలుగు గంటల లోపు వచ్చిన అందరితో ఓటు వేయించారు. పోలీసులు బందోబస్తు మధ్య ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి.


చీకుపనస కేంద్రంలో క్యూలో ఉన్న ఓటర్లు


ప్రైవేట్ జీపులో ఓటింగ్‌కు వస్తున్న మారుమూల బుంగాపుట్టు గ్రామ ఓటర్లు


చింతూరు మండలం అల్లిగూడెంలో బారులు తీరిన ఓటర్లు


కూనవరంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో ఓటు వేసేందుకు బారులు దీరిన ఓటర్లు


దేవీపట్నంలో బారులు తీరిన ఓటర్లు


మారేడుమిల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో బారులు తీరిన ఓటర్లు


గుడివాడ పాఠశాల పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన ఓటర్లు


పాడేరులో దివ్యాంగురాలికి సహాయం చేస్తున్న జి.కే.వీధి జెడ్పీటీసీ శివరత్నం తదితరులు


ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మంత్రి బాలరాజు దంపతులు


హుకుంపేటలోని పాఠశాల పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన ఓటర్లు


ఏబులం బూత్‌లో చీకటి పడినా ఓట్లు వేసేందుకు వేచియున్న గ్రామస్తులు


జి.మాడుగులలో ఓటు హక్కు వినియోగించుకున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు వెంకటలక్ష్మి


వద్దిగూడెం పోలింగ్ బూత్‌లో ఓటు వేసి వస్తున్న దివ్యాంగ ఓటరు


రంపచోడవరం జూనియర్ కళాశాల వద్ద పోలింగ్ పరిస్థితి పరిశీలిస్తున్న ఏఎస్పీ జగదీష్


ఓటు హక్కు వినియోగించుకునేందుకు వస్తున్న వృద్ధురాలు


అల్లిగూడెం వద్ద కూంబింగ్ నిర్వహిస్తున్న ప్రత్యేక బలగాలు


అరకులోయలో బారులు తీరిన ఓటర్లు


డుంబ్రిగుడలో క్యూలో ఉన్న ఓటర్లు

ఓటు హక్కు వినియోగం అందరి బాధ్యత

అరకులోయ రూరల్ : ఓటు హక్కు వినియోగం అందరి బాధ్యతగా తీసుకోవాలని అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అభిషేక్ తెలిపారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో భాగంగా సిర్గం పంచాయతీ తోకవలస పోలింగ్ బూత్‌తోపాటు మండలంలో 14 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న వివిధ పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. ఎన్నికల సిబ్బందితో పాటు స్థానిక ఓటర్లతో మాట్లాడి పలు సమస్యలపై అడిగి తెలుసుకున్నార. భారత రాజ్యాంగం కల్పించిన్న ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.


తోకవలసలో ఓటర్లతో మాట్లాడుతున్న అరకు అసెంబ్లీ ఆర్వో అభిషేక్

ఓటర్ల కోసం ఐటీడీఏ పీవో బస్సు ఏర్పాటు

అనంతగిరి: మండలంలోని మారుమూల గుమ్మ పంచాయతీ కళ్యాణ గుమ్మి గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో ఓటు వేసేందుకు వీలులేదు. విషయం తెలుసుకున్న అరకు ఆర్వో, ఐటీడీఏ పీవో అభిషేక్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. దీంతో గ్రామం నుంచి సుమారు 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవరాపల్లి మండలం చింతలపూడి నుంచి సమిద మీదుగా మేడపర్తి పోలింగ్ కేంద్రానికి బస్సుల్లో ఓటర్లను తరలించేలా ఏర్పాట్లు చేశారు. మొత్తం 45 మంది వరకు ఓటు హక్కును వినియోగించుకున్నారు. బస్సు ఏర్పాటు చేయడంపై గిరిజనులు ఐటీడీఏ పీవో అభిషేక్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అరకు నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల్లో ఓటర్లకు ఓటు హక్కును వినియోగించుకునేందుకు రవాణా సౌకర్యం కల్పించారు.


ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రానికి బస్సులో వెళ్తున్న కళ్యాణగుమ్మి గ్రామస్తులు